ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5 జనగామ
గురువారం 22 ఆగస్టు 2024


హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో..


భూపాలపల్లి జిల్లా ఆస్పత్రిలో..


ములుగు జిల్లా ఆస్పత్రిలో..


మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో..


ఎంజీఎం ఆస్పత్రిలోని జ్వరాల వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులు

ఆంధ్రజ్యోతి ఫోకస్

జ్వర పంజా

ఉమ్మడి జిల్లాలో సీజనల్ వ్యాధుల విజృంభణ

- డెంగీ, మలేరియా, తదితర జ్వరాలతో మంచం పడుతున్న జనం
- వైద్యం కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ

వివరాలు : 7లో..


జనగామ జిల్లా ఆస్పత్రిలో..

జ్వరాలు పంజా విసురుతున్నాయి. అసలే వర్షాకాలం.. మరోవైపు పారిశుధ్య నిర్వహణ లోపంతో అపరిశుభ్రంగా మారుతున్న పరిసరాలు, దోమల వ్యాప్తి ఇందుకు కారణమవుతోంది. సీజనల్ వ్యాధుల నియంత్రణకు యంత్రాంగం చర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం జటిలంగా మారుతోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు వ్యాప్తి చెందుతుండటం జనాలను కలవర పెడుతోంది. ఓ వైపు ప్రతీ ఇంట్లో ఒకరిద్దరు జ్వరబాధితులు ఉంటుండగా.. మరోవైపు చికిత్స కోసం వస్తున్న బాధితులతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. హనుమకొండ ఎంజీఎం, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లా ఆసుపత్రులతో పాటు పీహెచ్‌సీల్లోని వార్డులు నిండిపోతున్నాయి. ఉమ్మడి జిల్లాకు ఎంతో కీలకమైన ఎంజీఎం ఆస్పత్రిలో పిల్లల వార్డుతోపాటు జనరల్ మెడిసిన్ విభాగంలో మంచానికి ఇద్దరు చొప్పున రోగులు చికిత్స పొందుతుండగా మిగిలిన వార్డులు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే మరణాలు కూడా సంభవిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఇక ఈ జటిల పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు దందాకు తెరలేపుతున్నారు. చికిత్సలు, నిర్ధారణ పరీక్షల పేరుతో ఎక్కువ మొత్తంలో గుంజుతున్నారని, ప్లేట్‌లెట్స్ ఎక్కించేందుకు ఆస్పత్రి స్థాయిని బట్టి రూ.11వేల నుంచి రూ.15వేల వరకు చార్జ్ చేస్తున్నట్టు తెలుస్తోంది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

విలువిద్యలో అంతర్జాతీయ గుర్తింపు

గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్న ఆర్డీఎఫ్

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

కల్లెడ కళాశాలలో సిబ్బంది క్వార్టర్లు ప్రారంభం


విల్లు ఎక్కుపెట్టిన ఇంద్రసేనారెడ్డి

వివరాలు 7వ పేజీలో..

ఆర్టీసీకి ఫుల్ కలెక్షన్

- రాఖీ పండుగ సందర్భంగా పెరిగిన ఆదాయం
- సగటు కంటే రూ. 29.54 లక్షలు అదనం

జనగామ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఆర్టీసీకి ఫుల్ కలెక్షన్లు వచ్చాయి. పండగ నేపథ్యంలో జనగామ ఆర్టీసీ అధికారులు ఈనెల 17 నుంచి 20 వరకు అదనపు బస్సులను నడిపారు. సాధారణంగా ప్రతి రోజూ 108 బస్సులు నడుస్తుండగా పండగ నేపథ్యంలో ప్రతి రోజూ అదనంగా 15 బస్సులను నడిపించారు. జనగామ నుంచి హైదరాబాద్, హనుమకొండ, సిద్ధిపేట, సూర్యాపేట మార్గాల్లో బస్సు సర్వీసులు నడుస్తుంటాయి. ఈ మార్గాల్లో ప్రయాణికుల తాకిడి ప్రతి రోజూ ఎక్కువగా ఉంటుంది. రాఖీ పండగ సందర్భంగా ఈనెల 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు ప్రయాణికుల తాకిడి మరింతగా పెరిగింది. జనగామ ఆర్టీసీ రోజువారీ సగటు ఆదాయం రూ. 25,55,366 కాగా ఈ నాలుగు రోజుల్లో రూ. 27 లక్షల నుంచి రూ.38 లక్షల కలెక్షన్లు వచ్చాయి. జనగామ బస్టాండ్ నుంచి సగటున 1,83,928 కిలోమీటర్లు మేర బస్సులు నడపాల్సి ఉండగా నాలుగు రోజుల్లో కలిపి 1,96,616 కిలోమీటర్ల మేర నడిపారు. నాలుగు రోజుల సగటు ఆదాయం రూ. 1.02 కోట్లు కాగా రూ. 1.31 కోట్లు వచ్చాయి. సగటు కంటే రూ. 29.54 లక్షలు ఎక్కువగా వచ్చాయని డిపో మేనేజర్ స్వాతి తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికతో అదనపు బస్సులను నడిపామన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెయింటెనెన్స్, ట్రాఫిక్ విభాగాలు, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది సమష్టి కృషితో డిపో ఆదాయం పెంచామన్నారు.

అత్యాశకు పోతే రూ.4లక్షలు గల్లంతు

చిలుపూర్, ఆగస్టు 21: అతి తక్కువ ధరకే అధిక బంగారం వస్తుందని ఆశపడ్డ ఓ ఆటోడ్రైవర్ రూ. 4లక్షలు పోగొట్టుకున్నాడు. విషయం గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలుపూర్ మండలం చిన్నపెండ్యాలకు చెందిన గడ్డమీది రమేష్ ఉపాధి కోసం ఆటో నడుపుతున్నాడు. గత జూన్ నెల 17వ తేదీన ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి తన దగ్గర బంగారం గుండ్లు ఉన్నాయని, తక్కువ ధరకే ఇస్తానని నమ్మించాడు. దీంతో రమేష్ అదే నెల 19న కర్ణాటక రాష్ట్రంలోని పెనుసముద్రం వెళ్లాడు. సదరు వ్యక్తిని కలవగానే రెండు బంగారు గుండ్లు (నాలుగు గ్రాములు) ఉచితంగా ఇచ్చి, అది నకిలీదో, కాదో చెక్ చేయించుకోమని చెప్పాడు. ఒరిజినల్ అయితే తనకు ఫోన్ చేయాలని, లేకపోతే నీ ఇష్టం అని చెప్పాడు. తిరిగి వచ్చి చెక్ చేస్తే అది ఒరిజినల్ అని తేలింది. దీంతో జూలై 19న అపరిచిత వ్యక్తి మళ్ళీ ఫోన్ చేసి రూ.4 లక్షలు ఇస్తే పెద్దమొత్తంలో బంగారం ఇస్తానని చెప్పాడు. దీంతో రమేష్ మరోమారు కర్ణాటకకు వెళ్ళి అపరిచిత వ్యక్తికి డబ్బు ముట్టజెప్పాడు. అది తీసుకొచ్చి చెక్ చేయగా నకిలీదని తేలడంతో బుధవారం పోలీసులను ఆశ్రయించాడు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21 : అందరి సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ కెఆర్.గార్డెన్‌లో పాస్టర్లతో ఆత్మీయ సన్మాన సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రజలందరి ఆశీర్వాదం వల్లే తాను ఎమ్మెల్యేగా, కూతురు కావ్య ఎంపీగా విజయం సాధించామన్నారు. దీంతో మరింత బాధ్యతాయుతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దేశ ప్రజలు దైవ భక్తి, క్రమశిక్షణ, ఎలాంటి విద్వేషాలకు లోనుకాకుండా ఒకే కుటుంబంలా జీవించడం వల్లే.. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందన్నారు. క్రైస్తవులు జీవన విధాన మార్గదర్శకులుగా నిలవాలన్నారు. పాస్టర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా ఉంటామని అన్నారు. క్రైస్తవులకు గ్రామాల్లో శ్మశాన వాటికల ఏర్పాటుతో పాటు త్వరలో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తామని, నూతన చర్చీల నిర్మాణానికి అనుమతులను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

పార్లమెంటులో గళం వినిపిస్తా: ఎంపీ కావ్య

సమస్యలపై ప్రజల తరఫున పార్లమెంటులో గళం వినిపిస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. నాన్నగారు సైతం తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి తనను గెలిపించేందుకు ఎంతో కష్టపడ్డారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీతో పాటు ఎమ్మెల్యేను పాస్టర్లు ఘనంగా సన్మానించారు. సమావేశానంతరం శివునిపల్లిలో నూతన చర్చి నిర్మాణానికి ప్రార్థన చేశారు. సమావేశంలో పలు గ్రామాల పాస్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలను రికవరీ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ రూరల్, ఆగస్టు 21: స్త్రీనిధి రుణాలను 50 శాతం రికవరీ చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా కొత్త ఎంటర్‌ప్రైజ్‌లకు స్త్రీ నిధి అధిక రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. తక్కువ శాతం స్త్రీ నిధి రుణాల రికవరీ ఉన్న మండలాలు తప్పనిసరిగా 50 శాతం రికవరీ చేయాలన్నారు. రఘునాథపల్లి, జనగామ మండలల్లో 85 శాతం రుణాలను రికవరీ చేయాలని సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అన్నారు. క్రెడిట్ ప్లాన్ రుణాలను మంజూరు చేయకపోయినా, లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేసినా వీవోఏలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్డీవో వసంత, డీపీవో స్వరూప, డీఏవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆర్‌వోఆర్ చట్టాలపై సమావేశం

ఈనెల 23న నూతన ఆర్‌వోఆర్ చట్టాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్‌వోఆర్ చట్టంపై ఈ నెల 23(రేపు) సాయంత్రం 3 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, హాజరై సూచనలు ఇవ్వాలని కోరారు.

ఘనంగా లక్ష పుష్పార్చన


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పుష్పాలంకరణలో అమ్మవారు

జనగామ కల్చరల్, ఆగస్టు 21: పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో పుష్పార్చనలు, వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి అత్యంత వైభవోపేతంగా 21 రకాల పూలతో లక్ష పుష్పార్చన, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వాసవి మాత ట్రస్టు అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, బుద్ద రమేష్, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బిజ్జాల నవీన్‌కుమార్, జైన రమేశ్, అయితా శ్రీనివాస్, అరుగుల శ్రీనివాస్, రామిని రాజేశ్వర్, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయహరి, గట్టు వెంకటేశ్వర్లు, యాంసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుణమాఫీ అమల్లో జాప్యం తగదు

వెంకటాద్రిపేట గ్రామస్థుల ఆగ్రహం

బ్యాంకు గేటు మూసివేసి నిరసన


బ్యాంకు మేనేజర్‌ను నిలదీస్తున్న వెంకటాద్రిపేట గ్రామస్థులు

చిలుపూర్, ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు రుణమాఫీ అమలులో బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యం వహించడం ఎంతమాత్రం తగదని వెంకటాద్రిపేట మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు కందుల రఘుపతి, ఎన్నకూన కుమార్ అన్నారు. ఈ మేరకు మల్కాపూర్‌లో ఇండియన్ బ్యాంకు ఎదుట బుధవారం రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. అంతకుముందు ప్రధాన గేటును మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యం వల్లే సకాలంలో రుణమాఫీ వర్తించక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బ్యాంకులో మొత్తం 4 వేల మంది రైతులకు గాను కేవలం 1800ల మందికే రుణమాఫీ వర్తించిందన్నారు. మిగతా 2200ల మంది రైతులను వివిధ ధ్రువీకరణ పత్రాల పేరిట వ్యవసాయ అధికారుల చుట్టూ తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం ఇండియన్ బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వందలాది మంది రైతులు రైతు రుణమాఫీ అవకాశాన్ని కోల్పోయారని గుర్తు చేశారు. ఇప్పటికైనా సంబంధిత బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యం వీడి, రైతు రుణమాఫీ అమలు కోసం ఊరూరా క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాగా, సమాచారమందుకున్న ఎస్సై నవీన్‌కుమార్ అక్కడికి చేరుకుని సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని మేనేజర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎడవెళ్లి మాధవరెడ్డి, గూడెళ్ళి రమేష్‌రెడ్డి, శివరాత్రి శ్రీనివాస్, కస్తూరి యాకూబ్, సంపత్‌రెడ్డి, రమేష్, భిక్షపతి, వైకుంఠం, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డిచర్ల కేంద్రంగా గంజాయి దందా?

- అమ్మకాలు.. కొనుగోళ్లు ఇక్కడి నుంచే..
- పోలీస్ ఫేక్ ఐడీలతో గుట్టుగా సరుకు రవాణా
- 100కి కాల్‌చేసి ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
- పోలీసుల అదుపులో నిందితుడు



లింగాలఘణపురం, ఆగస్టు21 : మండలంలోని వడ్డిచర్ల కేంద్రంగా గంజాయి దందా చాపకింద నీరులా విస్తరిస్తోంది. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన యువత గంజాయి మత్తుకు బానిసలుగా మారి భవిష్యత్తును పసిప్రాయంలోనే ఛిద్రం చేసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు.. బాధిత తల్లిదండ్రుల సమాచారం మేరకు.. లింగాలఘణపురం మండలం వడ్డిచర్లలో నిరుపేద వలస కుటుంబానికి చెందిన ఓ 20 ఏళ్ల యువకుడు కొన్నేళ్లుగా గంజాయికి బానిసయ్యాడు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వలస వెళ్లి కూలీ పనులు చేసుకునే క్రమంలో కొంతమందితో కలిసి జులాయి తిరుగుడుకు అలవాటుపడ్డాడు. ఒక టీంగా ఏర్పడి ఏకంగా గంజాయి దందాలోకి దిగి అమ్మకాలు, కొనుగోళ్ల దుకాణానికి తెరలేపాడు. నాలుగేళ్లుగా వడ్డిచర్ల, నవాబుపేట, నేలపోగుల, చిన్నమడూరు, కొత్తపల్లి గ్రామాల్లో సుమారు 20 మందితో గంజాయి రవాణాకు పాల్పడుతున్నాడు. అరకులోయ, తమిళనాడులాంటి ప్రాంతాలకు ఓ కారులో వెళ్లడం అక్కడ గంజాయిని కొనుగోలు చేసు కుని యథేచ్ఛగా విక్రయించడం మొదలుపె ట్టాడు. ఎవరికీ అనుమానం రాకుండా నిందితులు పోలీస్ ఫేక్ ఐడీని తయారు చేసుకున్నట్లు కూడా తెలుస్తోంది. ఈ క్రమంలో సదరు యువకుడు గంజాయి మత్తులో మునిగి ఏకంగా తల్లిదండ్రులను కొట్టడం, వీధుల వెంట ర్యాష్‌గా బైక్ డ్రైవింగ్ చేయడం, ఎవరైనా నిలదీసే ప్రయత్నం చేస్తే వాళ్లను బండబూతులు తిట్టడంతో గ్రామస్థులు తల్లిదండ్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విసిగిపోయిన తల్లిదండ్రులు ఈనెల 20న పోలీస్ కంట్రో ల్ రూం డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన లింగాలఘణపురం పోలీసులు నిందితుడితో పాటు మరో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది.

వరంగల్ జిల్లా గంగపుత్ర (బెస్త) పరస్పర సహాయక సహకార గృహనిర్మాణ పరిమిత సంఘం వరంగల్ - హన్మకొండ-506011
నోటీసు నెం. 147/2024 (రి.నెం.AMC/WGL/DCO/2011/3339) తేది: 20-08-2024
14వ వార్షిక సర్వసభ్య సమావేశం (మహాసభ) మరియు వార్షిక ఎన్నికల నోటీస్
తేది: 24-9-2024 (మంగళవారం) ఉ॥10:30 గం॥,
స్థలం:తారా గార్డెన్స్, REC ప్రక్కన, హన్మకొండ.
పాలకమండలి తీర్మానం ప్రకారం తేది 30-04-2024 నాడు అప్‌డేట్ చేయబడిన ఓటర్ల జాబితాలోని సభ్యులు మాత్రమే పై సమావేశమునకు అర్హులు, కావున ఆహ్వానితులు.
డోలి రాజలింగం, అధ్యక్షులు సెల్: 9849224182 | పొరిపెల్లి రాజేంద్రకుమార్, కార్యదర్శి సెల్: 9849983494

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

విలువిద్యలో అంతర్జాతీయ గుర్తింపు

● గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్న ఆర్డీఎఫ్ ● త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి


డ్రోన్‌తో పురుగుల మందు పిచికారీని పరిశీలిస్తున్న ఇంద్రసేనారెడ్డి

పర్వతగిరి, ఆగస్టు 21: ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేసి విలువిద్యలో విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పతకాలు సాధించిన ఘనత రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఆర్డీఎఫ్)దేనని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో ఆర్డీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనితా అచ్యుతాపాయ్ జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు నిర్మించిన క్వార్టర్లు, ఒకేషనల్ కోర్సులు, ల్యాబ్‌లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీఎఫ్ అర్చరీ అకాడమీలో విలు విద్యకారులతో మాట్లాడి విల్లు ఎక్కుపెట్టారు. పొలంలో పురుగుల మందును పిచికారీ చేసే డ్రోన్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ 26ఏళ్ల క్రితం ఆర్డీఎఫ్‌ను స్థాపించి విద్యాలయాలను ఏర్పాటు చేయడమే గాకుండా, వివిధ ప్రాంతాలకు బ్రాంచ్‌లను విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్న ఆర్డీఎఫ్ సేవలు అభినందనీయమన్నారు. గ్రామంలో గతంలోనే కమ్యూనిటీ టాయిలెట్లను నిర్మించారని, కాలేజీ స్టాఫ్ కోసం డబుల్‌బెడ్రూం క్వార్టర్లు నిర్మించడంపై రామ్మోహన్‌రావుకు విద్యపై ఉన్న ఆసక్తిని తెలియజేస్తుందన్నారు. సంస్థకు విరాళాలు అందించే దాతలకు సైతం సంస్థలో విద్యనభ్యసించే విద్యార్థుల ఫలితాలు కూడా ఉత్తేజపరుస్తున్నాయన్నారు. బాలికల విద్యను పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాల, కళాశాలలో బాలికలకు 50శాతం సీట్లు కేటాయిస్తూ, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నారని అన్నారు.


నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా అంకితభావంతో పనిచేస్తున్న ఆర్డీఎఫ్ ఫౌండర్ మెంబర్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావును అభినందించారు. ఆయన తండ్రి వెంకట్రామనర్సయ్య సైతం గతంలో సేవాభావంతో ఎన్నో పనులను చేశారని, జిల్లా పరిషత్ తొలి చైర్మన్‌గా, సొసైటీ అధ్యక్షుడిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆర్డీఎఫ్ ఫౌండర్ మెంబర్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ దాతల సహకారంతోనే పేద విద్యార్థులకు విద్యను అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్డీఎఫ్ సెక్రటరీ కిరణ్ అడ్డాల, అనంతపాయ్, ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్, పాఠశాల హెచ్‌ఎంలు అశోకాచారి, విష్ణు, నాయకులు విజయ్‌చందర్‌రెడ్డి, రావు పద్మ, కొండేటి శ్రీధర్, బొంపెల్లి దేవేందర్‌రావు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన బీజేపీ నేతలు

మండలంలోని కల్లెడ గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని బుధవారం పలువురు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర సభ్యుడు కొండేటి శ్రీధర్, జిల్లా నాయకుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, బొట్ల మధు, సంతోష్ పాల్గొన్నారు.



ల్యాబ్‌లో పరికరాలను పరిశీలిస్తున్న ఇంద్రసేనారెడ్డి

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.15,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,6.00,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 7.30am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 7.30am
తారకరామ 70 - కాచిగూడ 7.45am
GLOBAL CINEMAS RELEASE

MEGASTAR CHIRANJEEVI'S ICONIC FILM "SHANKARDADA" RE-RELEASING IN THEATRES
10% of Every Ticket will be Donated to the CHIRANJEEVI BLOOD BANK
నేడే బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu & B.Kishor Kumar Proudly Presents



విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 7.45am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00
KJR PICTURES THROUGH PARAMJYOTHI FILMS RELEASE 7893208524 & 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

రేపే బ్రహ్మాండమైన విడుదల



వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
SARTHAK MOVIES

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.35am
గలేరియా - పంజాగుట్ట 10.45am
పీవీఆర్ - మూసారాంబాగ్ 11.00am
SRI SAI VISUAL HOUSE 9849153511 / 7013388396

నవ్వుల పండుగ... నేడే చూడండి
FUN FESTIVAL IN THEATERS



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GEETHA FILM DISTRIBUTERS



రేపే బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.20,11.00,2.30,6.00,9.30



వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద కిటకిటలాడుతున్న రోగులు

'జ్వర' పంజా



- డెంగీ, మలేరియా, తదితర జ్వరాలతో మంచం పడుతున్న జనం
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు క్యూ

ఉమ్మడి జిల్లాలో సీజనల్ వ్యాధుల విజృంభణ

ఉమ్మడి వరంగల్ జిల్లాపై జ్వరాలు పంజా విసురుతున్నాయి. వర్షాలు విస్తారంగా పడుతుండటంతో పాటు వాతావరణ మార్పులతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ప్రతీ ఇంట్లో జ్వరబాధితులు మంచాలు పడుతున్నారు. ఈ క్రమంలో చికిత్స కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే మరణాలు కూడా సంభవిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో జ్వరాలు ప్రబలుతున్న తీరుపై 'ఆంధ్రజ్యోతి' ఫోకస్

వరంగల్ జిల్లాలో 27 డెంగీ కేసులు

మలేరియా ప్రబలుతున్నా లెక్కల్లో లేని వైనం

పోచమ్మమైదాన్, ఆగస్టు 21: వరంగల్ జిల్లా వాసులను జ్వరాల తీవ్రత కలవరానికి గురిచేస్తోంది. జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్లతో బాధపడుతున్న వారు ఇంటికొకరు ఉంటున్నారు. డెంగీ, మలేరియా లాంటి కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దాంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. డెంగీ లక్షణాలతో అనేక మంది ఆస్పత్రుల్లో చేరుతున్నారు. 20రోజుల వ్యవధిలోనే వరంగల్ జిల్లాలో 27 డెంగీ కేసులు నమోదైనట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా జ్వర పీడితులు రోజురోజుకు పెరుగుతున్నారు. వివిధ రకాల వైద్యపరీక్షల కోసం వచ్చినవారితో ల్యాబ్‌లు, డయగ్నొస్టిక్ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, మెడికల్ షాపులు రోగులతో నిండిపోతున్నాయి. నగరంతోపాటు శివారు ప్రాంతాలలోనూ డెంగీ కేసులు పెరుగుతున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. చిన్నారుల సైతం జ్వరంతో బాధపడుతుండగా పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో వ్యాధుల వివరాలను యాజమాన్యాలు బయటకు రానివ్వడం లేదని, దీంతో నమోదైయ్యే కేసుల వివరాలు ప్రభుత్వ అధికారుల లెక్కలోకి రావడం లేదని తెలుస్తోంది. 2022లో 161, 2023లో 160 డెంగీ కేసులు నమోదవగా ఈ ఏడాది ఎనిమిది నెలల్లో జిల్లాలో మొత్తం 82డెంగీ పాజిటివ్ కేసులు నమోదైనట్టు వైద్యాధికారులు చెబుతున్నారు.

అలాగే అనేక మంది మలేరియా, చికున్‌గున్యాతో బాధపడుతున్నప్పటికీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం మలేరియా, చికున్‌గున్యా కేసులు నమోదవడం లేదని చెబుతుండటం గమనార్హం. ఈ ఏడాది ఇప్పటి వరకు ఏప్రిల్‌లో 3, జూలైలో 3, ఆగస్టులో 2 మలేరియా కేసులు మొత్తం 8 కేసులు మాత్రమే మలేరియా కేసులు నమోదయ్యాయని చెబుతున్నారు. కానీ బయట పరిస్థితి చూస్తే అనేకమంది మలేరియా, చికున్‌గున్యాతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. 2022లో 45, 2023లో 7 మలేరియా కేసులు నమోదవగా, ఈ ఏడాది ఆగస్టు 20 వరకు ఎనిమిది కేసులు నమోదయ్యాయి.

డెంగీ డేంజర్ బెల్స్

భూపాలపల్లి జిల్లాలో 23 కేసులు

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 21: భూపాలపల్లి జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, డెంగీ పాజిటివ్ కేసులు అధికంగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా డెంగీ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గత రెండు రోజుల్లో మూడు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు 23 మంది ఈ మహమ్మారి బారిన పడ్డారు. అలాగే ఐదు మలేరియా కేసులు నమోదయ్యాయి. ఇవి అధికారిక లెక్కలు మాత్రమే. వైద్యాధికారుల దృష్టికి రాని కేసులో జిల్లాలో అధికంగానే ఉన్నాయని తెలుస్తోంది. విషజ్వరాలు విజృంభిస్తుండటంతో ప్రజలు ఆస్పత్రుల బాట పడుతున్నారు. పల్లెల్లో పారిశుధ్యం లోపించడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. విషజ్వరాలు వ్యాపిస్తున్న గ్రామాల్లో అధికారులు నామమాత్రంగా వైద్య శిబిరాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతీ ఏడాది జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో దోమల వల్ల ప్రజలు రోగాల బారినపడకుండా దోమతెరలను పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు అదెక్కడా కానరావడం లేదు.

ఏటా పెరుగుతున్న విషజ్వరాలు

జిల్లాలో విషజ్వరాలు ఏటా పెరుగుతున్నట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. గతేడాది 83కుపైగా డెంగీ కేసులు నమోదయ్యాయి. 2022లో ఏడు, 2021లో 11, 2022లో 42, 2023లో 85 నమోదయ్యాయి. ఈ 8నెలల్లోనే 23 కేసులు నమోదవగా మరో నాలుగు నెలల్లో ఇంకా పెరిగే అవకా శాలున్నట్టు తెలుస్తోంది. మరోవైపు మలేరియా కేసులు కూడా జిల్లాలో అక్కడక్కడ నమో దవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు ఐదుగురు దీని బారిన పడ్డారు. చికున్‌గున్యా కేసులు మాత్రం నాలుగేళ్లలో కానరాలేదు. 2020 నుంచి నేటివరకు నమోదవలేదని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. గత 24 గంటల్లో మూడు పాజిటివ్ కేసులు నమోదవగా భూపాలపల్లి, రేగొండ, కాటారం పీహెచ్‌సీల పరిధిల్లో ఒకొక్కరు చొప్పున జ్వరాల బారిన పడ్డారు. ఇక జిల్లాలో నమోదైన 23 కేసుల్లో అత్యధికంగా భూపాలపల్లి పరిధిలోనే ఉన్నాయి.

ఆస్పత్రులకు క్యూకడుతున్న ప్రజలు

జ్వరాలతో ప్రజలు ఆస్పత్రుల బాటపడుతున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్) రోగుల తాకిడి విపరీతంగా ఉంది. రోజు 650మంది ఓపీ పరీక్షలు చేయించుకుంటున్నారని, వీరిలో 500కు పైగా మంది జ్వరాలతో బాధపడే వారే ఉన్నారని తెలుస్తోంది. దీంతో ఈ ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఆరు పడకల మెడికల్ ఐసీయూను ఏర్పాటు చేశారు. టీ-హబ్‌లో రోజు జిల్లాలోని 13 పీహెచ్‌సీలు, రెండు సీహెచ్‌సీల నుంచి వచ్చిన 80-100 శ్యాంపిళ్ల పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వచ్చిన 80శాంపిల్స్‌లో మూడు పాజిటివ్‌గా నిర్ధారణైంది.



భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కిటకిటలాడుతున్న వార్డులు

మంచానికి ఇద్దరు..

జ్వరబాధితులతో ఎంజీఎం కిటకిట

హనుమకొండ జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న బాధితులు

పీహెచ్‌సీలకు క్యూ కడుతున్న జనం



ఎంజీఎం ఓపీలో బారులు తీరిన రోగులు

వరంగల్ మెడికల్, ఆగస్టు 20: ఉమ్మడి జిల్లాలో జ్వరాలు పంజా విసురుతున్నాయి. డెంగీ, మలేరియా, ఇతర వైరల్ ఫీవర్లతో జనం సతమతమవుతున్నారు. ప్రస్తుతం ప్రతీ ఇంట్లో ఒక్కరైనా జ్వరపీడితులు కనిపిస్తున్నారు. ఏ ప్రైవేటు ఆస్పత్రి చూసినా రోగులతో కిటకిటలాడుతోంది. ఇక ప్రభుత్వ ఆస్పత్రుల్లో అయితే మంచానికి ఇద్దరు చొప్పున చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉన్నా అంతకంటే వేగంగా వైరస్ విస్తరించడం పట్ల వైద్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో పిల్లల వార్డుతోపాటు జనరల్ మెడిసిన్ విభాగంలో మంచానికి ఇద్దరు చొప్పున చికిత్స పొందుతున్నారు. వార్డులన్నీ కిటకిటలాడుతున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా జ్వర బాధితులు క్యూ కడుతున్నారు.

వైద్య పరీక్షలు కీలకం

డెంగీ వ్యాధి నిర్ధారణలో వైద్య పరీక్షలు కీలకంగా మారా యి. ఐజీఎం పరీక్షలతోనే కచ్చితత్వం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఆర్‌డీటీ ప్లేట్‌లెట్ కౌంట్, సీరం టెస్ట్ విధా నంలో పరీక్షలు నిర్వహించడం సరికాదని సీనియర్ వైద్యు లు చెబుతున్నారు. ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ పరీక్షలు 100 శాతం నమ్మశక్యం కాదని అంటున్నారు. యాంటిజెన్ పాజి టివ్ ఉంటేనే 100శాతం వ్యాధి ఉన్నట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు.

దండుకుంటున్న ప్రైవేటు ఆస్పత్రులు

హనుమకొండ, వరంగల్ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులన్నీ వైరల్ ఫీవర్ బాధితులతో కిటకిటలాడుతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు.. పరిస్థితులను ఆసరా చేసుకుని దండుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో జ్వరానికి చికిత్సకు రూ.50వేల నుంచి లక్షకు పైగానే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఎదురవుతోంది. ములుగురోడ్డులోని ఓ కార్పొరేట్ ప్రైవేట్ ఆస్పత్రి తమ ఐదు అంతస్థులను ఫీవర్ వార్డులుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. అదే విధంగా బాలసముద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి జ్వరం వచ్చారంటే చాలు.. అడ్మిట్ అయితేనే చికిత్స అంటూ రోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ కరోనా కాలం కంటే ఎక్కువ సొమ్మును కాజేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

అధిక ధరలకు 'ప్లేట్‌లెట్స్'

ప్లేట్‌లెట్స్ పడిపోయినప్పుడు అందించే సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్‌లను ఈ సీజన్ అదనుగా చూసుకొని అధిక ధరలకు ఇస్తున్నట్టు రోగులు వాపోతున్నారు. ఆస్పత్రి స్థాయిని బట్టి ఈ ప్లేట్‌లెట్లను రూ.11వేల నుంచి రూ.15వేల వరకు విక్రయిస్తున్నారని, పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎంలో ఈ యంత్రం లేకపోవడంవల్ల ప్రైవేట్ వైపు మొగ్గు చూపాల్సి వస్తోందని ఆవేదన చెందుతుఉన్నారు.

ముందు జాగ్రత్తలు

డెంగీ జ్వరం వస్తే తీవ్రత తగ్గించేందుకు చల్లని నీటితో మెత్తని వస్త్రం లేదంటే స్పాంజీని ముంచి శరీరాన్ని తుడవాలి. తక్షణశక్తినిచ్చే పౌడర్లు, పండ్ల రసాలు తాగించాలి. దీనివల్ల జ్వర తీవ్రత తగ్గి ప్లేట్‌లెట్స్ అదుపులోకి వస్తాయి. ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించి పరిసరాల పరిశుభ్రత పాటించాల్సి ఉంటుంది. డెంగీని గుర్తిస్తే 20 శాతం వరకు ఎలాంటి ప్రమాదం లేకుండా చికిత్స పొందవచ్చునని వైద్యులు చెబుతున్నారు.



ఎంజీఎంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఎంజీఎంలో డెంగీ, మలేరియా కేసులు

సంవత్సరం	మలేరియా	డెంగీ	చికున్‌గున్యా
2020	194	73	0
2021	310	128	0
2022	229	615	0
2023	93	821	0
2024	23	234	0

ప్లేట్స్‌లెట్స్ తగ్గితే సొంత వైద్యం వద్దు..

డాక్టర్ దుర్గం వెంకటేశ్, ఫిజీషియన్, ఎంజీఎం



ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గితే సొంత వైద్యం చేయిం చుకోవద్దు. వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్స పొం దాలి. వైరల్ జ్వరం వచ్చిన వారు హెపటైటీస్ పరీక్ష చేయించుకోవడం ఉత్తమం. చాలా మంది డెంగీ బాధితులకు బొప్పాయి పండు తినడం వల్ల కడుపునొప్పి, వాంతులు లాంటివి ఉంటాయి. తీవ్రమైన జ్వరం, శరీరంపై దద్దుర్లు, తలనొప్పి, వాంతులు లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.



మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓపీ కోసం బారులు తీరిన రోగులు, బంధువులు

మానుకోట జిల్లాలో మరింత విజృంభణ

● ఇప్పటికే ఇద్దరు మృతి ● 250 డెంగీ, 12 మలేరియా కేసులు నమోదు

మహబూబాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణాలు, గ్రామాలు, తండాలు.. ఇలా మహబూబాబాద్ జిల్లాలో జ్వరాలు మరింత విజృంభిస్తున్నాయి. ప్రతీ ఇంట్లో ఒకరిద్దరు చొప్పున జ్వరబాధితులు మంచం పట్టారు. దీంతో జనం జ్వర భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికే జిల్లాలో జ్వరాలతో ఇద్దరు మృతి చెందడంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. డెంగీ, మలేరియా, జ్వరాలు వ్యాప్తి పెరగడంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లాలోని కేసముద్రం మండలం బేరువాడకు చెందిన ఒకరు, తొర్రూరు మండల కేంద్రానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి మృతి చెందారు. జిల్లాలో సాధారణం కంటే ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో 250 డెంగీ, 12మలేరియా కేసులు, 48,664 మంది ఇతర జ్వరాలతో బాధపడుతున్నట్టు వైద్యాధికారులు గుర్తించారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో రోజు 1600 నుంచి సుమారు 2 వేల మంది వరకు ఓపీ పేషెంట్లు వస్తుండగా, అందులో సగానికి పైగా జ్వర లక్షణాలున్నవారేనని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలోని కొత్తగూడ, అయోధ్యపురం, తీగలవేణి, ముల్కనూరు, కురవి, డోర్నకల్ మల్యాల, మహబూబాబాద్ అర్బన్, కేసముద్రం, నెల్లికుదురు, మరిపెడ ప్రాంతాల్లో అధికంగా డెంగీ, మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మానుకోట జిల్లాలోని 21 పీహెచ్‌సీల్లో కేసులు నమోదయ్యాయిలా..

సంవత్సరం	డెంగీ	మలేరియా	ఇతర వ్యాధి
2022	125	20	--
2023	40	06	--
2024	250	12	48,664



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఓపీ వద్ద భారీగా ఉన్న రోగులు

నామమాత్రంగా వైద్య శిబిరాలు

విస్తారంగా వర్షాలు కురవడం, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ క్రమంలో గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వైద్యాధికారులు.. నామ్‌కేవాస్తేగా పల్లెల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. దీనికి తోడు గ్రామపంచాయతీ పాలక మండలి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

గుండాల మురళీధర్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో, మహబూబాబాద్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇతర ఆరోగ్య సూత్రాలు పాటించాలి. ఏ మాత్రం అలసట అనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

దోమలమందు పిచికారీ చేయాలి

బానోత్ విష్ణు, సీరోలు, మహబూబాబాద్ జిల్లా



వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లోని మురుగుకాల్వలు, కుంటల్లో నీరు నిలిచిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు గ్రామాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయాలి. దీంతో పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

వణుకుతున్న ఏజెన్సీ గ్రామాలు

● ప్రబలుతున్న జ్వరాలతో గిరిబిడ్డల బెంబేలు ● కొనసాగుతున్న ఫీవర్ సర్వే

ములుగు, ఆగస్టు 21: ఏజెన్సీ పల్లెల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వానాకాలం ప్రారంభమైన తర్వాత ఊళ్లకుఊళ్లు మంచం పడుతున్నాయి. ఏ ఇల్లు చూసినా ఒకరిద్దరు జ్వర పీడితులు కనిపిస్తున్నారు. వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ పారిశుధ్య నిర్వహణలో లోపం, కలుషితతాగునీరు, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట పడడంలేదు. ఈ క్రమంలోఆస్పత్రులు జ్వరబాధితులతో నిండుతున్నాయి. ములుగు ఏరియా వైద్యశాల, ఏటూరునాగారం, వెంకటాపురం(నూగూరు) సామాజిక వైద్యశాలలతోపాటు 15 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు నిత్యం వందలాది మంది జ్వరపీడితులు వస్తున్నారు. ఏరియా ఆస్పత్రి, సామాజిక వైద్యశాలల్లో బెడ్లన్నీ నిండిపోతుండగా పీహెచ్‌సీలలో అందుబాటులో ఉన్న బెడ్లపై చికిత్స అందిస్తున్నారు.

రెండునెలల్లో 67 డెంగీ, మలేరియా కేసులు

వైద్య ఆరోగ్యశాఖ ప్రతిఏటా ఇంటింటా ఫీవర్ సర్వేలు నిర్వహిస్తోంది. సమస్యాత్మక గ్రామాలను ముందే గుర్తించి క్లోరినేషన్, దోమల నివారణ మందును పిచికారీ చేయిస్తోంది. ములుగు జిల్లాలో ఈసారి 123 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ముందస్తు వ్యాధుల నివారణ చర్యలు చేపట్టారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. జూన్, జూలై, ఆగస్టు 20 వరకు నిర్వహించిన జ్వర సర్వేలో 60,136 మందికి జ్వరం సోకినట్లు తేలింది. వీరందరి రక్త నమూనాలు సేకరించి పరీక్షించగా 34 మందికి మలేరియా, 33 మందికి డెంగీ నిర్ధారణ అయింది. అత్యధికంగా ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి వచ్చిన రోగుల్లో 21 మందికి డెంగీ, 13 మందికి మలేరియా నిర్ధారణ అయింది.

ఆందోళన కలిగిస్తున్న మరణాలు

జ్వరంతో బాధపడుతున్న పలువురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. అయితే... ఈ మరణాలను వైద్య ఆరోగ్యశాఖ నమోదు చేయలేదు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మృతిచెందినట్లు పేర్కొంటున్నారు. ములుగు మండలం జాకారంలో ఇటీవల ఓ నిండు గర్భిణి, వాజేడు మండలానికి చెందిన మరో గర్భిణి జ్వరంతో బాధపడుతూ మరణించారు. వాజేడు మండలానికి చెందిన మరో మహిళ కూడా డెంగీ లక్షణాలతో మృతిచెందింది. మంగపేట మండలంలో మూడునెలల కాలంలో తొమ్మిది మంది జ్వరంతో మరణించినట్టు తెలుస్తోంది.



కన్నాయిగూడెం పీహెచ్‌సీకి వచ్చిన బాలింత

పీహెచ్‌సీలకు ప్రత్యేక నిధులు

జ్వరాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పీహెచ్‌సీలకు కలెక్టర్ ప్రత్యేక నిధులను కేటాయించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో ఒక్కో పీహెచ్‌సీకి రూ.50వేల చొప్పున మంజూరు చేశారు. వీటితో అవసరమైన మలేరియా, డెంగీ టెస్టింగ్ కిట్లను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా ములుగులోని ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసి వైద్యులతో సమీక్ష జరిపిన కలెక్టర్ మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. టీ-డయాగ్నోహబ్‌లో లోపాలను గుర్తించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు చేపడుతున్నారు.



మంగపేట పీహెచ్‌సీకి వచ్చిన జ్వరపీడితులు



ములుగు ఏరియా ఆస్పత్రిలో మందులు తీసుకుంటున్న దృశ్యం

జనగామలో హైఫీవర్

జిల్లాలో పెరుగుతున్న 53 డెంగీ కేసులు

జనగామ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : జనగామ జిల్లాను హైఫీవర్ వెంటాడుతోంది. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. జ్వరాలతో వచ్చే బాధితులతో జిల్లాకేంద్రంలోని ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా పారిశుధ్య నిర్వహణ లోపం కారణంగా జిల్లాలో దోమలు, ఈగలు బెడద తీవ్రంగా ఉండటంతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇటీవల 'స్వచ్ఛదనం-పచ్చదనం' పేరుతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినా అవి తూతూమంత్రంగానే సాగాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సీజనల్ కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నా అవన్నీ లెక్కలోకి రావడం లేదు. అయితే జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పీహెచ్‌సీల్లో నిర్ధారణైన కేసులు మాత్రమే అధికారికంగా నమోదవుతున్నాయి. జిల్లాలోని 12 గ్రామాల పరిధిలో ఒక జిల్లా ఆసుపత్రి, 4 సీహెచ్‌సీలు, 13 పీహెచ్‌సీలు ఉన్నాయి. వీటితో పాటు గ్రామాల్లో ఆర్‌ఎంపీలు, జిల్లాకేంద్రంతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి లాంటి నియోజకవర్గ కేంద్రాల్లో పదుల సంఖ్యలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ రోగులు చికిత్స తీసుకుంటున్నారు. ప్రైవేటుగా చికిత్స తీసుకుంటున్న వారి వివరాలు రికార్డ్ కావడం లేదు. దీంతో జిల్లాలో ప్రభుత్వ లెక్కల కంటే రెట్టింపు కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 53 డెంగీ, 6 మలేరియా కేసులు నమోదయ్యాయని, మరో 2వేలకుపైగా సాధారణ జ్వరాలు నమోదైనట్టు అధికారులు చెబుతున్నారు.



జనగామ జిల్లా ఆస్పత్రిలో ఓపీ కోసం వచ్చిన రోగులు

రూ.వేలల్లో ఆసుపత్రి బిల్లులు

ప్రస్తుత పరిస్థితులు ప్రైవేటు ఆసుపత్రులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జ్వరాలతో అడ్మిట్ అయిన రోగుల నుంచి వైద్యం, నిర్ధారణ పరీక్షలు, స్కానింగుల పేరుతో రూ.వేలకు వేలు బిల్లులు వేస్తున్నారు. చిన్నపాటి జ్వరానికే హడావిడి చేస్తున్నారని, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలైతే ఇక వారి ఇష్టారాజ్యమన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ క్రమంలో ఓపీకి వచ్చిన పేషెంట్లకు టెస్టులు, మందులతో కలిపి రూ.5వేలకు పైనే అవుతుండగా అడ్మిట్ వారికైతే రూ.30వేలు, ప్లేట్స్‌లెట్స్ తగ్గడంలాంటి సమస్య వస్తే రూ.50వేలపైనే అవుతున్నాయి. అధికారుల నిఘా లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లు 'తాము ఆడిందే ఆట' అన్నట్టుగా వసూలు చేస్తున్నారన్న అభిప్రాయాలున్నాయి.

ఐదేళ్లుగా జిల్లాలో నమోదైన కేసులు

వ్యాధి	2020	2021	2022	2023	2024
డెంగీ	6	15	34	45	53
మలేరియా	6	7	7	8	4
చికున్‌గున్యా	0	0	0	0	0
మొత్తం	12	22	41	53	57

వివిధ కారణాలతో ఐదుగురి మృతి

జిల్లాలో బుధవారం ఒక్కరోజే వివిధ కారణాలతో ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. కుటుంబ కలహాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకోగా, రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు, పాముకాటుతో చికిత్స పొందుతూ మరొకరు దుర్మరణం చెందారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య ..


ఏడెల్లి కుమార్ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21: మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన ఏడెల్లి కుమార్ (40) అనే వ్యక్తి మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన ప్రకారం.. రాఘవాపూర్‌కు చెందిన కుమార్, అతడి భార్య జ్యోతి ఇద్దరూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. కుటుంబ పోషణ కోసం రూ.1.70 లక్షల అప్పు చేశారు. మరోవైపు కుమార్ మద్యానికి అలవాటు పడ్డాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈనెల 19న ఇద్దరి మధ్య అప్పు తీర్చే విషయమై గొడవ జరగగా, భార్య జ్యోతి ఇంటి నుంచి వెళ్లిపోయింది. అనంతరం మంగళవారం రాత్రి కుమార్ ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయాడు. ఆయనకు ఓ కుమార్తె ఉంది. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నర్మెట మండలం వెల్దండలో..


కాసర్ల రాజు (ఫైల్)

నర్మెట: కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండ గ్రామానికి చెందిన కాసర్ల రాజు(39) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కుటుంబంలో చిన్న చిన్న గొడవలు మొదలయ్యాయి. దీంతో మనస్తాపం చెంది బుధవారం పురుగుల మందు(గడ్డి మందు) తాగాడు. వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం..


మృతి చెందిన నక్కల ఉపేందర్

రఘునాథపల్లి: వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై గోవర్ధనగిరి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన నక్కల ఉపేందర్(38) ప్లంబింగ్ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టేందుకు ఉపేందర్ భార్య హైమావతి తల్లిగారిల్లయిన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ గ్రామానికి వెళ్లింది. ఆమెను తీసుకరావడానికి ఉపేందర్ వెల్ది నుంచి మోటారు సైకిల్‌పై మీదికొండకు వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో ఉపేందర్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్యతో పాటు కుమారుడు శివప్రసాద్, కూతురు కావ్యశ్రీ ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

బస్సు ఢీకొని మతిస్థిమితం లేని వ్యక్తి మృతి..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల శివారులో జాతీయరహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. లింగాలఘణపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ నుంచి వరంగల్ వైపుకు వెళ్తున్న ఆర్టీసీ గరుడ బస్సుకు నెల్లుట్ల శివారులో గుర్తుతెలియని ఓ వ్యక్తి అకస్మాత్తుగా అడ్డుతగిలాడు. ఈ ప్రమాదంలో తను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో 8712685036 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ రిటైర్డ్ హెచ్‌ఎం..


రాంచంద్రారెడ్డి (ఫైల్)

బచ్చన్నపేట: పదకొండు రోజుల క్రితం పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న వ్యక్తి బుధవారం మృతి చెందారు. బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం ఇమ్మడి రాంచంద్రారెడ్డి (68) కొన్ని సంవత్సరాలుగా జనగామలో నివాసముంటున్నారు. ఈనెల 11న ఇంట్లో పాము కరవటంతో ప్రభుత్వాస్పత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. అక్కడి నుంచి హన్మకొండకు తీసుకెళ్లగా, ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.



WANTED TEACHERS
★ To Teach I to V Classes for Subjects : English, Telugu, Hindi, Urdu, Maths, Computers (Full time) Warangal Candidates Preferred Cont : 9849211563
AJW-5732

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 12000 - 15000. సంప్రదించవలసిన ఫోన్ నెం. 8688072125
AJW 5731

WANTED
★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.LTD. సంతోషిమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363
AJW-199162

SSC MEMO పోయినది
★ నా పేరు వంటికోటు రోజ, తండ్రి : ధర్మ, గ్రా॥ కొమ్మాల (విశ్వనాథపురం) వాస్తవ్యురాలు. నేను కల్యాణలక్ష్మీ దరఖాస్తు కొరకు గీసుగొండలోని ఒక జిరాక్స్ సెంటర్‌లో SSC మెమో ఒరిజినల్ కాపీ వదిలి తీసుకుంటిని సదరు కొంత దూరం పోయి చూసుకోగా నా SSC ఒరిజినల్ మెమో కోల్పోయినది. దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు. సం.ప్ర॥ 8106020464
AJW-188195

డాక్యుమెంట్స్ పోయినవి
★ జనగాం రాజేష్ గౌడ్, తండ్రి : ప్రభాకర్, ఇ.నెం. 3-1-170, కాకతీయ కాలనీ, అలంకార్ థియేటర్ దగ్గర, హన్మకొండ గారికి చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.2088/2021 గలది. ఆత్మకూర్ నుండి హన్మకొండకు బస్సులో ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సం.ప్ర॥ 8897465152
AJW-199163

PLOTS FOR SALE
★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001
AJW-3030

PLOT FOR SALE
★ కోమల్ల టోల్‌ప్లేట్ దగ్గరలో Wgl to Hyd NH-163 కి 2వ బిట్ వంగపల్లిలో DTCP NH2nd Bit, కొలనుపాకలో ఫార్మ్ ల్యాండ్ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. సం.ప్ర॥ 9573735007
AJW-5722

PLOT FOR SALE
★ హైదరాబాద్ ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు.. విల్లాలు.. ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా.. శ్రీశైలం హైవే... Cont :- 8008091512
AJH-002584

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర: 7989775119
AJH-002583

CHANGE OF NAME
★ I, MOHAMMED ABDUL RAZZAK (Old Name) H.No.1-9-937, Postal Colony, Subedari, Hanumakonda Town & Dist - 506001, T.S. have changed my name as MOHD ABDUL RAZZAK (New Name), S/o. MOHD YOUSUF HUSSAIN for all purposes.
AJW-5724

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలి

• ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్


దేవరుప్పుల సబ్ డివిజన్ కార్యాలయంలో మొక్కనాటుతున్న ఎస్ఈ వేణుమాధవ్

దేవరుప్పుల, ఆగస్టు 21: గ్రామాల్లో ఎల్‌సీలు తీసుకున్నప్పుడు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ వారం నిర్వహించే గ్రీవెన్స్‌లో వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వెంటనే కొత్త ట్రాన్స్ ఫార్మర్లు అమర్చాలని, వాటిపై అదనపు భారం పడకుండా చూడాలని అన్నారు. వర్షాలు, ఉరుములు, మెరుపులు సంభవించి సరఫరాలో అంతరాయం జరిగినప్పుడు వెంటనే స్పందించాలన్నారు. విద్యుత్ బిల్లులు పేరుకుపోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జనగామ డీఈ ఎల్ఎస్ రెడ్డి, దేవరుప్పుల ఏడీఈ అనిల్‌కుమార్, దేవరుప్పుల, సింగరాజుపల్లి విద్యుత్ ఏఈలు పి.సుధాకర్, ఎం. రాజవర్ధన్‌రెడ్డి, సబ్ ఇంజనీర్లు సోనియా, ఉదయ్, దేవరుప్పుల, సింగరాజుపల్లి సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులు అందిస్తున్నాం..

జనగామ రూరల్: విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ఏప్రిల్ నుంచి అవార్డులను అందజేస్తున్నామని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ జనగామ ఎస్ఈ టి.వేణుమాధవ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతీ నెల విద్యుత్ ఉద్యోగుల పనితీరు పరిశీలించి బెస్ట్ పర్ఫామెన్స్ ఆఫ్ ది మంత్ పేరుతో అవార్డులు ఇస్తున్నామని తెలిపారు. దీంతో ఉద్యోగుల్లో పోటీతత్వం పెరిగి వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తారని అన్నారు. సప్లై మెయింటెనెన్స్, డీటీఆర్ నిర్వహణ, వినియోగదారులకు సత్వర సేవ, కొత్త సర్వీస్ కనెక్షన్, ఎనర్జీ ఆడిట్, వర్క్ ఆర్డర్ల క్యాపిటలైజేషన్, రెవెన్యూ వసూళ్లు తదితర అంశాల ప్రాతిపదికన డీఈలు, ఏడీఈలు, ఏఈలను అవార్డులకు ఎంపిక చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగులందరూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలి: సీపీఐ


వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

జఫర్‌గఢ్, ఆగస్టు 21 : అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుణమాఫీ అమలులో ప్రభుత్వ లోపాలను నిరసిస్తూ సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జఫర్‌గఢ్‌లో రైతు వేదిక భవనం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను మాఫీ చేయాలని కోరుతూ పార్టీ నాయకులు వ్యవసాయ విస్తరణాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ గ్రామాల్లో పంట రుణాలు మాఫీ కానివారు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు బ్యాంకుల్లో ఎంత పంట రుణం తీసుకున్నా.. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.2లక్షలు సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. అలాగే రైతులకు బ్యాంకుల ద్వారా ఖరీఫ్ పంట రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి.యాకూబ్‌పాషా, పెండ్యాల సమ్మయ్య, మండల గట్టుమల్లు, మంద బుచ్చయ్య, ఎండి.జాఫర్, యాకయ్య, నీలాసింగ్, కాన్షిరాం, హరిలాల్, పంతులు, రతన్‌సింగ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొడకండ్ల బంద్ ప్రశాంతం


కొడకండ్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న మాలమహానాడు నేతలు

కొడకండ్ల ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆ సంఘం మండలాధ్యక్షుడు జవ్వాజి ప్రవీణ్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా బుధవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యాలయాలను మాలమహానాడు నాయకులు మూయించారు. మండలకేంద్రంలోని చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పార్లమెంట్ తీర్మానం లేకుండా ఆర్టికల్ 341ని సవరించే అధికారం ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌సాగర్, బత్తుల వెంకన్న, దేవదానం, యాకన్న, దేవేందర్, మొకిరాల వెంకన్న, రత్తయ్య, రాజు, నరేష్, అమృత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను పునఃపరిశీలించాలి..

జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ నాయకుడు తాటి కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం జనగామ బంద్‌కు పిలుపునివ్వడంతో వ్యాపారులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటి కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును పునఃపరిశీలన చేయాలని కోరారు. కార్యక్రమంలో నీలం స్వామి, చంద్రశేఖర్, పరుశురాములు, అఖిల్, కార్తీక్, రాజేష్ పాల్గొన్నారు.

గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

పాలకుర్తి, ఆగస్టు 21: గిరిజన డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోతు రామకోటి నాయక్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల వేదికగా గిరిజన డిక్లరేషన్ అమలు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అమలు చేస్తామని చెప్పి ఎనిమిది నెలలు అవుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. పాలకుర్తి నియోజకవర్గంలో 40 శాతం మంది గిరిజన జనాభా ఉందని అన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, నిరంజన్‌రెడ్డి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పబ్బ సంతోష్, ఈర్ల రాజు, కమ్మగాని శ్రీనివాస్, భాస్కర్, నరసింహ, ప్రవీన్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి డబ్బు కాజేసిన వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, ఆగస్టు 21: దొంగ పత్రాలు సృష్టించి కల్యాణలక్ష్మి డబ్బులు కాజేసిన వ్యక్తిని దేవరుప్పుల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాధాపురం లకావత్‌తండాకు చెందిన లకావత్ నందా తన కూతురు, అల్లుడి పేరిట దొంగ పత్రాలు సృష్టించి కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకుని డబ్బులు తీసుకున్నాడు. ఈ విషయంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం నీలిబండతండాకు చెందిన ఆంగోతు నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు. బుధవారం నందాను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

పాలకుర్తి, ఆగస్టు 21: చెన్నూరు పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచ్చెట్టి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

54 మంది హెచ్‌ఎంలకు నోటీసులు

విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నందుకు చర్యలు

జనగామ కల్చరల్, ఆగస్టు 21: విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటమే కాకుండా ఉపాధ్యాయులకు పరిమితికి మించి లీవ్‌లు ఇచ్చారన్న కారణంతో జిల్లాలో 54 మంది హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 20న జిల్లా లోని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పై నివేదిక తెప్పించుకున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పలు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 25% కంటే తక్కువగా ఉందని తెలుసుకుని బాధ్యులైన హెడ్మాస్టర్లపై కొరడా ఝులిపించారు. నవంబరు నెలలో న్యాస్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాల్సి ఉండగా పలు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 25% కంటే తక్కువ ఉండడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు బాధ్యులైన హెడ్మాస్టర్లకు నోటీసులివ్వాలని డీఈవో కె.రామును ఆదేశించిన దరిమిలా ఆయన 47 మందికి షోకాజ్ నోటీసులిచ్చారు. అదే విధంగా పరిమితికి మించి ఉపాధ్యాయులకు క్యాజువల్ లీవ్‌లను సాంక్షన్ చేసినందుకు గాను మరో ఏడుగురు హెడ్మాస్టర్లకు షోకాజ్ నోటీసులిచ్చారు. దీంతో నోటీసులు అందుకున్న వారి సంఖ్య 54 మందికి చేరింది. నోటీసులు అందుకున్న వారిలో ప్రాథమిక, హైస్కూల్ హెడ్మాస్టర్లతో పాటు కేజీబీవీ ఎస్‌వోలు ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి


పెద్దవంగరలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, ఆగస్టు21 : రైతులందరికీ ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచా రంలో చెప్పి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, అర్హులందరికీ మాఫీచేసే వరకు రైతుల తరపున పోరాడుతామని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రుణమాఫీ కాలేదని చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రూ.రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని రాజకీయ లబ్ధి, పొంది ఇప్పుడు షరతులు పెట్టి రైతులను మోసం చేస్తున్నదన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరిగేదాకా బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పోరాడితేనే ప్రభుత్వం దిగొస్తుందని, రుణమాఫీ చేయాల్సిన రైతుల జాబితా ప్రభుత్వం వద్ద ఉందని, చేతగానితనం వల్ల మాఫీ చేయడం లేదన్నారు. ఎన్నో వాయిదాలు పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ ఒత్తిడి వల్లే కొంత మొత్తం రుణమాఫీ చేసిందన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు కీలకంగా వ్యవహరించడంతోనే ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. బ్యాంకు లోన్ ఇచ్చేటప్పుడు లేని షరతులు రుణమాఫీ దగ్గర ఎందుకని ప్రశ్నించారు. రైతుల బాధలను గుర్తించి ఎలాంటి షరతులు లేకుండా అర్హులందరికీ రూ.2 లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్‌తో మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడి రైతుల పరిస్థితిని వివరించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, శ్రీరాంసుధీర్, శ్రీరాం సంజయ్, పాకనాటి సునిల్‌రెడ్డి, మనోహర్, సమ్మయ్య, యాదగిరిరావు, వెంకన్న, విజయ్‌పాల్‌రెడ్డి, అశోక్, శ్రీరాం రాము, వెంకట్‌రెడ్డి, భాస్కర్, పటేల్, ఊషయ్య, కుమార్ పాల్గొన్నారు.

పల్లగుట్టలో గ్రామదేవతలకు బోనాలు


పెద్దమ్మతల్లికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

చిలుపూర్, ఆగస్టు 21 : మండలంలోని పల్లగుట్టలో పెద్దమ్మతల్లి, పోచమ్మ (గ్రామదేవతలు)లకు మహిళలు బోనాలు సమర్పించారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రమేష్, గొడుగు కొమురయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక పూజారుల సమక్షంలో అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. అనంతరం డప్పుచప్పుళ్ళు, డీజేసౌండ్స్ మధ్య మహిళలు బోనాలతో తరలి వెళ్ళారు. శివసత్తుల సమక్షంలో గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించారు.

- కాగా, బోనాల పండుగను పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొట్లపల్లి శ్రీధర్‌రావు రూ.40 వేలతో విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజుగౌడ్, ఎమ్మీ రఫీ, బొట్టు చేరాలు, రత్నాకర్‌రెడ్డి, పేరాల సుధాకర్, దార అశోక్‌పాల్, చల్లారపు శ్యామ్, జీడి ఆనందం, ఇసురం కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలి

సీజేఐటీ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న విజయపాల్‌రెడ్డి

జనగామ కల్చరల్, ఆగస్టు 21: విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని సీజేఐటీ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం జనగామ మండలం యశ్వంతాపురంలోని క్రీస్తుజ్యోతి (సీజేఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విజయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని కోరారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడుతూ సమాజం గర్వించే ఇంజనీర్లుగా తయారు కావాలని, నేర్చుకున్న జ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బైట్-ఎక్స్‌ఎల్ ఇనిస్టిట్యూషన్ అధినేత ఎల్.నిశాంత్ మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం ఎలా పెంపొందించుకోవాలో విద్యార్థులకు, విద్యార్థులను ఏ విధంగా తీర్చిదిద్దాలో తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో బీటెక్ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బాలికకు ప్రతిభా పురస్కారం


మనస్వితకు చెక్కు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 21: మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన టెన్త్ విద్యార్థి మనస్విత బుధవారం ప్రతిభా పురస్కారం అందుకున్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు వి. హన్మంతరావు నిర్వహించే రాజీవ్ క్రీడా ఉత్సవాలు ఎల్బీ స్టేడియంలో జరుగగా, రాష్ట్రస్థాయి ఖోఖోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మనస్వితకు సీఎం రేవంత్‌రెడ్డి రూ. 12వేల చెక్కు అందించి ప్రశంసించారు. గ్రామానికి చెందిన ముత్యాల హరిబాబు వనజ దంపతులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. వారి కూతురు మనస్వితరామంతాపూర్‌లోని సత్యసాయి విద్యానికేతన్‌లో 10వ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా మనస్వితను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాజ్యసభ మాజీ సభ్యుడు హన్మంతరావు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

నర్మెట, ఆగస్టు 21: నర్మెట పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఫిర్యాదులపై సత్వరం స్పందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై నగేష్ ఉన్నారు.

సిటిస్కాన్ ఏర్పాటు చేయకపోతే

ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

జేఏసీ నాయకుడు మంతెన మణి కుమార్



జనగామ రూరల్, ఆగస్టు: 21 జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో సిటిస్కాన్ మిషన్ ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని జనగామ జేఏసీ నాయకుడు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనగామ ప్రభుత్వ అసుపత్రిలో గత 5 సంవత్సరాలుగా సిటిస్కాన్ లేక నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్‌కు అనేక సార్లు వినతిపత్రం అందజేసినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పదించి సిటీస్కాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరాహార దీక్ష చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

బచ్చన్నపేట, ఆగస్టు 21: కొడవటూరు జీపీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై బుధవారం సాయంత్రం అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, డీపీవో స్వరూపారాణి విచారణ జరిపారు. గ్రామంలో వసూలు చేసిన ఇంటి, నల్లా పన్నుల నగదును ఎస్‌టీవో సొంతానికి వాడుకున్నారని, తప్పుడు రశీదు పత్రాలు సృష్టించి లక్షలు మింగారని, వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో గ్రామానికి చెందిన మినలాపురం జలంధర్ అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశారు. లోకాయుక్తను సైతం ఆశ్రయించారు. దీంతో అప్పట్లో డీపీవోగా పనిచేసిన రంగాచారి ఇతర అధికారులు విచారణ సక్రమంగా జరపకుండా నివేదిక ఇచ్చారని జలంధర్ ఆరోపించారు. ప్రస్తుతం రిటైర్డ్ అయిన రంగాచారి పెన్షన్‌ను ఆపాలని మరోమారు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. విచారణ సమయంలో ఫిర్యాదు దారునితో పాటు, అదనపు కలెక్టర్, డీపీవో, ప్రస్తుత ఎంపీడీవో మల్లిఖార్జున్, బదిలీ అయి వెళ్లిన రఘురామకృష్ణ, కార్యదర్శి రూప మినహా ఎవరినీ లోనికి అనుమతించలేదు.

23లోగా దరఖాస్తు చేసుకోవాలి

జనగామ కల్చరల్, ఆగస్టు 21: కేజీబీవీలలో పనిచేసే సిబ్బంది షిఫ్టింగ్ కోసం ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో కె.రాము బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని 12 కేజీబీవీలలో అన్ని రకాల విధులు నిర్వహిస్తూ 2024, ఆగస్టు 1 నాటికి రెండు సంవత్సరాలు పూర్తయిన వారు పరస్పర/జిల్లా/అంతర్‌జిల్లా పరిధిలో షిఫ్టింగ్ కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 22, 23 తేదీలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.